TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 78 గురువారం, ఏప్రిల్ 16, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# తెలంగాణలో కొత్తగా 10 లోక్‌సభ స్థానాలు

**హైదరాబాద్ :** త్వరలో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దులు మారబోతున్నాయి. ప్రస్తుతం దేశంలో 543 సీట్లు ఉండగా వాటిని 850 కి పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే జరిగితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. 1. పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్యప్రస్తుతం తెలంగాణలో 17 లోక్‌సభ (ఎంపీ) స్థానాలు ఉన్నాయి. కొత్త విభజన తర్వాత ఈ సంఖ్య 26 లేదా 27కు పెరిగే అవకాశం ఉంది. అంటే అదనంగా మరో 9 నుండి 10 కొత్త నియోజకవర్గాలు ఏర్పడతాయి. 2. హైదరాబాద్ చుట్టుపక్కలే అధికంకొత్తగా వచ్చే ఎంపీ సీట్లలో 3 లేదా 4 కేవలం హైదరాబాద్, రంగారెడ్డి పరిసరాల్లోనే వచ్చే అవకాశం ఉంది. జనాభా ఎక్కువగా ఉన్న మల్కాజిగిరి, సికింద్రాబాద్, భువనగిరి వంటి చోట్ల విభజన జరిగి కొత్త సీట్లు పుట్టుకొస్తాయి. మల్కాజిగిరి నియోజకవర్గం ఇప్పటికే దేశంలోనే అత్యధిక ఓటర్లున్న ప్రాంతంగా రికార్డు సృష్టించింది, కాబట్టి దీనిని ఖచ్చితంగా విభజిస్తారు. 3. ఏ జిల్లాల్లో కొత్త సీట్లు రావచ్చు?2011 జనాభా లెక్కల ప్రకారం ఈ విభజన జరుగుతుంది. దీనివల్ల ఏయే ఉమ్మడి జిల్లాల్లో మార్పులు రావచ్చో ఇక్కడ తెలుసుకోండి.. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్: వీటిని విభజించి కొత్తగా 2 సీట్లు ఇచ్చే ఛాన్స్ ఉంది. ఉమ్మడి మెదక్: ప్రస్తుతం ఇక్కడ 2 సీట్లు ఉన్నాయి, కొత్తగా మరొకటి రావచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్: ఇక్కడ కూడా మరో కొత్త సీటు వచ్చే అవకాశం ఉంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ: ఈ జిల్లాలను సర్దుబాటు చేసి మరో 1 లేదా




2 సీట్లు పెంచవచ్చు. 4. ఎందుకు ఈ మార్పు?జనాభా పెరిగినప్పుడు, ప్రతి లక్షల మందికి ఒక ప్రతినిధి (ఎంపీ) ఉండాలనే నిబంధన ప్రకారం నియోజకవర్గాల పరిధిని మారుస్తారు. రంగారెడ్డి జిల్లా అప్పట్లో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా ఉండటమే ఇక్కడ ఎక్కువ సీట్లు పెరగడానికి ప్రధాన కారణం. ఈ ప్రతిపాదనలపై తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభాను నియంత్రించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తమకు, ఈ జనాభా ఆధారిత సీట్ల పెంపు అన్యాయం చేస్తుందని అవి భావిస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ దీనిని రాష్ట్ర ప్రయోజనాలపై దాడి అని అభివర్ణించగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇది దేశ సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని దేశ ప్రధానికి లేఖ రాశారు. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరగడం వల్ల, భవిష్యత్తులో దేశ రాజకీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందనేది ప్రధాన ఆందోళన. మాజీ కేంద్ర మంత్రి చిదంబరం గణాంకాలతో వివరిస్తూ, ప్రస్తుత నియోజకవర్గాల మార్పు వల్ల దక్షిణాది రాష్ట్రాల వాటా 24.3% నుండి 20.7%కి పడిపోతుందని హెచ్చరించారు. ఇది ఒక దురుద్దేశపూరిత కుట్ర అని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రధాన రాష్ట్రాల్లో సీట్ల మార్పులు ఈ విధంగా ఉండే అవకాశం ఉంది:తమిళనాడు ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలను కలిగి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 49 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 59 స్థానాలు లభిస్తాయి.

## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును

# వ్యతిరేకిస్తున్నాం



**న్యూ ఢిల్లీ :** డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశా రు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో వారు(ప్రభుత్వం) కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నిటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు."

# మహిళా బిల్లుకు బీఆర్ఎస్ 'జై'

## నియోజకవర్గాల విభజనపై వెయిట్ అండ్ సీ!

**హైదరాబాద్ :** మహిళా రిజర్వేషన్ల బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్ణయించింది. మంగళవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులు భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ల అమలు ఇప్పటికే చాలా ఆలస్యమైందని, అందుకే రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇవ్వాలని కేసీఆర్ స్పష్టం చేశారు. గతంలోనే తెలంగాణ అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మాత్రం భారాస ఆచితూచి అడుగువేయాలని నిర్ణయించుకుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే ఆందోళన పార్టీ నేతల్లో వ్యక్తమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న లోక్‌సభ స్థానాల్లో దక్షిణాది వాటా 24 శాతంగా ఉంది. కొత్త విభజన వల్ల ఈ శాతం తగ్గితే ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని, ఇది అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు నష్టదాయకమని చర్చించారు. అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతమున్న నిష్పత్తి దెబ్బతినకుండా, సీట్ల సంఖ్యను పెంచితే బాగుంటుందని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, కేంద్రం ప్రవేశపెట్టే బిల్లులో ఎలాంటి నిబంధనలు ఉంటాయో తెలియకుండా ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం సరికాదని బీఆర్ఎస్ భావిస్తోంది. పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత, అందులోని అంశాలను



క్షుణ్ణంగా పరిశీలించి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా ఉంటేనే మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ కీలక భేటీలో కేవలం పార్లమెంటు అంశాలే కాకుండా.. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. లోక్ సభలో ప్రాతినిధ్యం లేకపోయినా, రాజ్యసభలో ఉన్న ముగ్గురు ఎంపీల ద్వారా పార్టీ గళాన్ని బలంగా వినిపించాలని వ్యూహం రచించారు.

## ఏపీలో ఘోర ప్రమాదం

**- ఇంట్లో పేలిన డిటోనేటర్లు**

**అక్కడికక్కడే ఐదుగురు మృతి**



**శ్రీ సత్యసాయి జిల్లా:** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాదం సంభవించింది. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో పేలుడు భయంకరమైన విధ్వంసాన్ని సృష్టించింది. భూమి కంపించినట్లు, ఆకాశం విరిగిపడినట్లు భారీ శబ్దంతో ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు పేలాయి. దీంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా అరుపులు, కేకలతో భీతావహ దృశ్యాలతో దద్దరిల్లింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు ప్రాణాలు విడిచారు. 20 మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు. డిటోనేటర్లు పేలుడు తీవ్రతకు ఇంటి గోడలు పగిలిపోయాయి. చుట్టుపక్కల నివాసాలు సైతం దెబ్బతిన్నాయి. ఆ ఇంట్లో ఉన్న వారు ఏం జరిగింతో తెలుసుకునేలోపే ప్రాణాలు విడిచారు.

## 24ఏళ్లలో మోదీపై ఒక్క

# అవినీతి మచ్చ లేదు



**బంగాల్:** బంగాల్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్? దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. 24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్?లోని జల్పాయ్‌గుడి జిల్లా రాజ్‌గంజ్‌లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరా త్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయి నా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూ డా ఎదుర్కోలేదు. బంగాల్‌లో బీజేపీని అధికార ంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల చిదొంగలించిన ప్రతి పైసాను, వడ్డీ తో సహా మేం తిరిగి రాబడతాం" అని అమిత్ షా తెలిపారు.

## ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ

# తీసుకోవాలి

**న్యూ ఢిల్లీ :** ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్?ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని చెప్పారుమాతృమూర్తి పేరిట మొక్క నాటాలని మోదీ పిలుపు ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడ ం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచిం చారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తా వించారు. "శ్రీ కాల భైరవ ఆలయాన్ని సందర్శిం చి పూజలు చేయడం, శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించడం నా మనసులో ఎప్పటికీ నిలిచిపోతాయి. మీ అందరి మధ్యకు వచ్చే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా హృదయం ప్రస్తుతం ఎన్నో భావోద్వేగాలతో నిండిపోయింది. వాటిని మాటల్లో వర్ణించడం కష్టం. భారతదేశం వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సజీవ నాగరికత. ప్రపంచంలోని అతి తక్కువ దేశాలకు మాత్రమే ఇంత సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉండే సంప్రదాయాలు ఉన్నాయి. ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం సంప్రదాయ నిరంతరతకు ప్రతీక. దాదాపు 2,000 సంవత్సరాల చరిత్ర ఈ మఠానికి ఉంది. మన సమాజంలో కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికే పరిమితం కాని మహనీయులు పుడుతూనే ఉన్నారు. వారు ప్రజల మధ్యే జీవించారు. వారు ప్రజల సుఖదుఃఖాలను అర్థం చేసుకున్నారు.



## డీలిమిటేషన్‌తో అన్యాయం చేస్తే పెను

# ఉద్యమం తప్పదు



**హైదరాబాద్, ఏప్రిల్ 15:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణగానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన స్టాండ్‌కే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

# భగ్గుమంటున్న భానుడు

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతు న్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమం టున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లా లకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలా బాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రత లు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిం చింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి



44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇవాళ నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# షష్టిపూర్తి, ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరైన గిరిజన విద్యుత్ ఉద్యోగులు.





**నిజాంబాద్ జిల్లా ఏప్రిల్ 15 న్యూస్**
గిరిజన విద్యుత్ ఉద్యోగాల సంక్షేమ సంఘం కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ , నిజాంబాద్ షష్టిపూర్తి మరియు ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరై శాలువా, పూల బొకే, మరియు జ్ఞాపికతో ఘనంగా సన్మానించిన గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీరా సీతారాం నాయక్ , రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాంజీ నాయక్ , కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్ .అదేవిధంగా నిజామాబాద్ మరియు వారి యొక్క సిబ్బంది కలిసి అందించిన ఉద్యోగ ప్రశంసా పత్రము మరియు షీల్డ్ ను బహుకరించడం జరిగింది....అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ కలిసి లక్ష్మణ్ నాయక్ కి ఘనంగా సన్మానించడం జరిగింది.... మరియు ఉమ్మడి నిజామాబాద్ బాడీ కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే వారి యొక్క బావి జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించడం జరిగింది. అదేవిధంగా లక్ష్మణ్ నాయక్ గారు పదవి విరమణ పొందినప్పటికీ వారి యొక్క సేవలు గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి అవసరంగా భావించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సభాముఖంగా ఎన్నుకోవడం జరిగింది....

## అక్షిత కు వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి సాధించిన సందర్భంగా ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ బీహెచ్ రావ్ అభినందన తెలిపారు.



**వరంగల్ జిల్లా ఏప్రిల్ 15 న్యూస్** వరంగల్ ఎల్బి కళాశాల ఎన్సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుండి జి .అక్షిత కు వ్యాసరచన పోటీల్లో వరంగల్ గ్రూప్ అంతర్ కళాశాల పోటీలో మొదటి బహుమతి సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్సిసి “అస్త్ర 2026” అంతర్ కళాశాలల పోటీలు నిర్వహించినట్లు అందులో ఎల్బీ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్న జి. అక్షిత వ్యాసరచన పోటీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టాపిక్ లో మొదటి స్థానం సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రతిభ ఆధారంగా ఈ అరుదైన అవకాశం వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రాంగణంలో జి అక్షితను అభినందించారు. ప్రతిభలో అక్షిత మొదటి నుంచి ముందంజలో ఉందని పోటీ తత్వాన్ని అలవర్చుకొని విజయాలను సులభంగా చేదించాలని అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించొచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ౨, హరి లోకేష్, సమీర్, అజయ్, మనోజ్, అయాన్ పాషా అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గూడూరు నియోజకవర్గ ఏర్పాటు కోసం యువజన జేఏసీ సమావేశం విజయవంతం చేయాలి

**-- ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్**

**గూడూరుతేదీ: 15 ఏప్రిల్ 2026**
గూడూరు మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 18న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించనున్న యువజన జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేయాలని యువజన జేఏసీ ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్ కోరారు బుధవారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరు మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈ సమావేశానికి వివిధ కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలనీ. గూడూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈనెల 18న జరగనున్న సమావేశంలో పాల్గొని యువజన జేఏసీ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూవజన జేఏసీ ప్రతినిధులు కాయితోజు దేవేంద్ర చారి, పెసరి శివ, బానోత్ రామన్న నాయక్, భూక్యా సురేష్ నాయక్,ఎండి రహీం పాషా, నూకల అశోక్, మండల కుమార్, బానోత్ భాస్కర్ నాయక్, చీదురు హరీష్, గుగులోత్ రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ బజరంగ్ దళ్ కార్యకర్తలు గోవు మృతి తెలుసుకొని అంతక్రియలు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**స్థానిక మక్తల్ పట్టణంలో గోవు చనిపోయిన విషయం తెలుసుకున్న బజరంగ్ దళ్ కార్యకర్తలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సంఘటన స్థలానికి చేరుకుని సాయంత్రకాలంలో మున్సిపల్ సిబ్బందితో బజరంగ్ దళ్ కార్యకర్తలు తీసుకెళ్లి అంతక్రియలు పూర్తి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు నారాయణ పేట జిల్లా బజరంగ్ దళ్ కో -కన్వీనర్ భీమేష్,ప్రఖండ సంయోజక్ రాహుల్,మూర్తి,శివ,ప్రఖండ గోరక్ష సంయోజక్ అనిల్, అక్షయ్,నాగరాజు,నవీన్,వెంకు, రాము, శివ,వినయ్,చెన్నకేశవులు బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరతులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలతో మరోసారి అగ్రస్థానంలో ఐఐటీ రామయ్య ఇష్టా విద్యార్థులు







**సంగారెడ్డి, ఏప్రిల్ 15,మన మహతి న్యూస్ :**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో ఇష్ట జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ మార్గదర్శకత్వం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ హాజరై, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం, తల్లిదండ్రులు విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.సాయి వెంకట్ 991 మార్కులు, మురళీ కిరణ్ 989 మార్కులు,.పూజిత, బి.అనన్య, బి.నక్షత్ర 989 మార్కులతో మెరిశారు. అదేవిధంగా 950 పై మార్కులతో 42 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగంలో కె.వైష్ణవి 990 మార్కులు సల్సబీల్ ఫాతిమా 985, అదీబా ఖాతూన్ 979 మార్కులు సాధించారు. 950 పై మార్కులతో ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో ఫుర్కాన్ ఉర్ రహ్మాన్ 946 మార్కులతో ,ఎంఈసీ విభాగంలో జె.నందిని యాదవ్ 969 మార్కులతో అగ్రస్థానాలలో నిలువుగా,900 పై మార్కులతో ముగ్గురు విద్యార్థులు నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో డి. వైభవి, వి.వైష్ణవి, సోఫియా తస్కీన్ తలా 467 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వి.అనన్య, ఎం.డి.మజీద్ 465 మార్కులు సాధించగా, 450పై మార్కులు 36 విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎం.అనుశ్రీ 436, వై.జోష్నా 432, ఎస్.అఖిల 431 మార్కులు సాధించారు. అదేవిధంగా 420 పై మార్కులను ఐదుగురు విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమ వర్షిణి 473 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. సిబిన్ సంతోష్ 465 మార్కులతో ప్రతిభ చూపగా,451 మార్కులతో సి అనన్య నిలిచారు,460 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఎంఈసీ విభాగంలో టి.భవిష్య 491 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు, సాత్విక 485, అమూల్య 483 మార్కులను సాధించారు.455 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఇదిలా ఉండగా, ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్-1లో ఈ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు అర్హత సాధించడం ప్రత్యేకంగా చెప్పుకోదగిన విషయం. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వినోద్ కుమార్, కార్తీక్ కోట, ప్రిన్సిపల్ డాక్టర్ డి.రవి కిరణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం తో పాటు కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాళంకేరి.గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు.నూతన గృహ ప్రవేశం కార్యక్రమం.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలం గ్రామం తాళం కేరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు తాళంకేరి యర్ర. శ్రీమతి తాయమ్మ యర్ర. భీమేశప్ప నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో మాగనూరు మండల నాయకులు నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, వడ్వావాట సర్పంచ్ రవీందర్ ,వార్కూరు. సర్పంచ్ లక్ష్మణ్, గుర్రావ్ లింగంపల్లి ఉప సర్పంచ్ ఆంజనేయులు(సిద్దు) తాళంకేరి ఉప సర్పంచ్ శ్యామ్, తాళంకేరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, సురేష్, లక్ష్మణ్, రాజు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందితాళంకేరి.గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు.నూతన గృహ ప్రవేశం కార్యక్రమం. మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలం గ్రామం తాళం కేరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు తాళంకేరి యర్ర. శ్రీమతి తాయమ్మ యర్ర. భీమేశప్ప నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో మాగనూరు మండల నాయకులు నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, వడ్వావాట సర్పంచ్ రవీందర్ ,వార్కూరు. సర్పంచ్ లక్ష్మణ్, గుర్రావ్ లింగంపల్లి ఉప సర్పంచ్ ఆంజనేయులు(సిద్దు) తాళంకేరి ఉప సర్పంచ్ శ్యామ్, తాళంకేరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, సురేష్, లక్ష్మణ్, రాజు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# ఇందిరా శోభక్కామా లంబాడి ముద్దు బిడ్డను చీరి చింతకు కట్టే దౌర్యం నీకుఉందా?

నోరు అదుపు లో పెట్టు కోవడం మంచిది . మాజీ మంత్రి లంబాడి నాయకురాలు అంటే అంత అలుసా .నీ స్థాయికి తగినట్లు మాట్లాడడం మంచిది లంబాడి ఆదివాసీల మధ్య తగవులు పెట్టేది ఎవరో నీకు తెలుసా ?ములుగు జిల్లా లో బీసీ ఎస్సీమైనార్టీల పై ఏజెన్సీ లో వివక్ష చూపేది ఎవరు చందూలాల్ ఫోదెం వీరయ్య జగన్ నాయక్ భోజారావు లు ఎమ్మెల్యే లు గా ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు గ్రామాలలో స్వేచ్ఛగా బ్రతికారు అలా పాలన చేశారు ప్రజలు సంతోషం గా ఉన్నారు ఇప్పుడు ఏజెన్సీ లో స్వేచ్ఛా వాతావరణం ఉన్నదా. మంగ పేట లో ఎన్నికలు ఎవరికాలం లో రద్దైనాయి అప్పుడు తెగలమధ్య గొడవలు ఉన్నాయా అక్కడ ఇప్పుడెందుకు బిసి ల వృత్తులు దెబ్బ తిన్నాయి బిసి పేద రాలికోసం ఇందిరమ్మ ఇళ్లు అడుగుతే యువకుడు బలైనాడు బిసి యువకుని గురించి ఎందుకు మాట్లాడలేదు ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగు చున్న వివక్ష గురించి మాట్లాడ వే శీది కానీ జాతివైరం గల తెగల గురించి మాట్లాడి నీ విలువ తగ్గించు కోకుంటే మంచిది నీవు గొప్ప విద్యా వంతురాలివి బిసి బిడ్డవు ఎవరి మెప్పు కోసమో మాట్లాడి పరువు మర్యాదలను పోగొట్ట కోకు సన్యాసులు సంసారులు ఎవరో ప్రజలకు తెలుసు రంగి చెడే మంగి చెడే కథలు కూడా తెలుసని భావించండి లంబాడి నాయకురాలు సత్యవతి గురించి విమర్శించడం బిసి బిడ్డ గా నీకు గౌరవంగా ఉండదు అని తెలియ జేస్తున్నానుబిసి నాయకు రాలిగా ఇంకోసారి ఇలాంటివి మాట్లాడ వద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను



దరావత్ దేవా నాయక్ లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు

# CBSE ఫలితాలలో ఏకశిల విద్యార్థుల ఏకచత్రాధిపత్యం







సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ఏకశిలా విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపి అత్యున్నత మార్కులు (492,492,4 90,489,488,48 8,488,487,484,482,48 0........) సాధించారు. ఈ ఫలితాలు ప్రకటించిన అనంతరం అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి గారు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ ఈసంవత్సరం ప్రకటించిన ఇంటర్ తో పాటు సీబీఎస్ఈ లోనూ ఏకశిలా విద్యార్థిని విద్యార్థులు రాణించడం మా ఏకశిలా విద్యాసంస్థలకే గర్వనీయమని అన్నారు. నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ రిజల్ట్స్ లో గాని, నేటి జదీూజు ఫలితాలు ఏకశిల విద్యాసంస్థల హవా కొనసాగుతుందని, తల్లిదండ్రులు మా ఏకశిలా విద్యాసంస్థలపై మరియు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై పెట్టుకున్నటువంటి ఆశలు నెరవేర్చడంలో మా విద్యాసంస్థలు ఎల్లవేళలా కృషి చేస్తాయని తెలిపారు. కేవలం పాఠ్య పుస్తకాల్లోని అంశాలని బోధించడమే కాకుండా విద్యార్థులు స్వయం సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని పాఠ్యేతర అంశాలపై కూడా పట్టు సాధించినప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. చక్కని ప్రతిభ చూపిన విద్యరిని విద్యార్థులు భవిష్యతులో కూడా రాణించి ఉన్నత స్థాయిలో ఉండలిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ బేతి కొండల్ రెడ్డి, గౌరు సువిజా రెడ్డి ,చిదురాల దినేష్ రెడ్డి, చిదురాల శ్రావణి రెడ్డి , వైస్ ప్రిన్సిపల్స్ వీణ బాబా,కే డి స్వర్ణ రాజ్ , జి రామ్ ప్రసాద్ ,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు..

**- 16వ వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ .మున్సిపాలిటీలోని 16వ వార్డు బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి ఇతర వార్డులకు వీటిని పంపింగ్ చేసే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడగా... వాటికి సంబంధించి మరమత్తు పనులను 16వ వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అల్మూరి పావని మాట్లాడుతూ..
16 వార్డుకు సంబంధించినవే కాకుండా.. ఇతర వార్డులకు సైతం మంచినీటి సరఫరా జరిగే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడితే..బాధ్యతగా తీసుకొని మున్సిపాలిటీ సిబ్బందితో సమన్వయం చేసుకొని లీకేజీల మరమ్మతులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టామని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తమ మీద బురద జల్లడం పద్ధతి కాదని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ... సమస్యలను పరిష్కరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నామని.. 16 వార్డు ప్రజలకు అందరికీ ఈ విషయం తెలుసని చురకలంటించారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 16 వార్డుకు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక, "అరైవ్ అలైవ్" మూడవ రోజు కార్యక్రమాలు.

**- రోడ్డు భద్రతపై జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన**
**- కార్యక్రమాలు, ర్యాలీలు, మానవహారాలు. నిర్వహణ.**
**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**













**సంగారెడ్డి, ఏప్రిల్ 15,మన మహతి న్యూస్ :**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం మూడవ రోజు (ఏప్రిల్ 15) జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మానవహారాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయగలరని తెలిపారు. యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలను తెలుసుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తామని, 18 సంవత్సరాల వయస్సు నిండే వరకు వాహనాలు నడపబోమని, తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలని, వృద్ధులకు సహాయకారిగా ఉండాలని సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వేగవంతం

**ట్రాన్స్ ఫార్మర్ , విద్యుత్ లైన్ల పనులు పరిశీలించిన అధికారులు..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు జోరుగా సాగుతున్నాయి. బుధవారం రోజు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతోపాటు... 11 కెవి విద్యుత్ లైన్ పనులను డిఈ గంగాధర్, ఏఈ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి సంబంధించి ఎడ్యుకేషన్ బ్లాక్ లకు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయని, ఏడాది సమయంలోపు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గుంతలి రవి, మెగా కంపెనీ అధికారులు నిరంజన్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు.

**- నందిగామ గ్రామంలోని ఎస్.ఎన్. ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ.**
**- ట్రాఫిక్ నియమాలు పాటించండి -- సురక్షితంగా ప్రయాణించండి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**









**సంగారెడ్డి,ఏప్రిల్ 15,మన మహతి న్యూస్ :** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మూడవ రోజు (ఏప్రిల్ 15) నందిగామ గ్రామంలోని ఎస్.ఎన్. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన తప్పనిసరి అని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. అతివేగం క్షణకాలం ఆనందాన్ని కలిగించినప్పటికీ, ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం ఎంతటి కష్టాల్లో పడుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. గమ్యాన్ని చేరుకోవడం ఎంత ముఖ్యమో, దానిని సురక్షితంగా చేరుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు. ప్రత్యేకంగా యువతపై దృష్టి సారిస్తూ, కొత్త, కొత్త బైకులు ఉన్నప్పటికీ హెల్మెట్ ధరించకపోవడం, జుట్టు చెడిపోతుందనే కారణాలతో నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఏ పరిస్థితుల్లోనూ హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించకూడదని సూచించారు. ఈ సందర్భంగా యువతకు ఐఎస్ఐ గుర్తింపు పొందిన హెల్మెట్లు పంపిణీ చేశారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, పటాన్‌చెర్వు డీఎస్పీ ప్రభాకర్, భానూర్ ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ శివానందం, నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, డ్వాక్రా సంఘాల మహిళలు, పరిశ్రమల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ బీ బ్లాకులో సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ హమీద్ పటేల్

**కొండాపూర్ మన మహతి న్యూస్ ఏప్రిల్ 15:**
ప్రేమ్ నగర్ బీ బ్లాకులో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, పలు సమస్యలు తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బీ బ్లాకులో జరుగుతున్న సీవరేజ్ అవుట్ లెట్ పైప్ లైను పనులను హమీద్ పటేల్ , వాటర్ వర్క్స్ అధికారి సందీప్ తో కలసి పరిశీలించటం జరిగింది. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్ కు సూచించటం జరిగింది. తధానంతరం ప్రేమ్ నగర్ ఏ బ్లాకు నుండి, ప్రేమ్ నగర్ బీ బ్లాకులోకి ఉన్న చిన్న ఓపెన్ నాలా యొక్క సమస్యను స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్ లతో కలసి పరిష్కారం దిశగా సమాలోచనలు, చర్చలు జరపటం జరిగింది. యుద్ధ ప్రతిపదికన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు కొరకు ప్రతిపాధన చెయ్యాలనిఈ సందర్భంగా అధికారులకు కోరటం జరిగింది. కాలనీలో కట్టిన భవనాలు, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ నాలా యొక్క విస్తీర్ణం పెంచాలని, రానున్న వర్షం కాలంలోపే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు హమీద్ పటేల్ సూచించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ హమీద్



పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారులు సందీప్, స్థానిక సీనియర్ నాయకులు యన్ రూపారెడ్డి, డాక్టర్ రమేష్, గొళ్ళెం యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్ యాదవ్, అబేద్ అలీ, రాజు, రాజీ రెడ్డి, సైదులు, సత్తిబాబు, మల్లేష్, కచ్చావా దీపక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీవీసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ గలన్న కు ఘనంగా సన్మానం

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట. జిల్లా.** మక్తల్ నియోజకవర్గం. ముదుమల గ్రామం.బుధవారం ఉదయం పది గంటల ప్రాంతంలో ముదుమల గ్రామంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ గలన్నకు ఎంజేపీవీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది అయితే అయితే జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ఏడు రోజుల వేసవి కాల ప్రత్యేక శిబిరం ముదుమాల్ గ్రామంలో ఏర్పాటు చేయడం




జరిగింది ఇందులో బాగంగా గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత మరుగు దొడ్ల నిర్మాణం బాల్య వివాహల నివారణ అలాగే ప్రపంచాన్ని అబ్బురా పరిచే నిలువురాళ్ల సందర్శన వంటి కార్యక్రమలా పై ఏడు రోజుల వేసవి కాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది విషయం తెలుసుకొని ఎంజేపీవీసీ నాయకులు ముదుమాలకు చేరుకొని నిలువు రాళ్ల చరిత్ర పై అనేక విషయాలు చర్చించడం జరిగింది అనంతరం ఎంజేపీవీసీ నాయకులు ప్రొఫెసర్ గలన్న కు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రపంచాన్ని అబ్బురా పరిచే నిలువు రాళ్ళ చరిత్ర పుస్తకం రచయిత అలాగే ఎంజేపీవీసీ వ్యవస్థాపక అధ్యక్షులు కెవి నరసింహా అశోక్ కుమార్ గడ్డం సిద్దప్ప శివ ఎం ఏ తెలుగు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజవంతం చేయడం జరిగింది
కెవి నరసింహఎంజేపీవీసీ వ్యవస్థపాక అధ్యక్షులు ప్రపంచాన్ని అబ్బురా పరిచే నిలువు రాళ్ళ చరిత్ర పుస్తకం రచయిత 9393203075

# ఇండ్ల పేరుతో దళారులను నమ్మి మోసపోవద్దు భూక్య రాజేష్ నాయక్

**రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నడుస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన బిజెపి జిల్లా నాయకులు భూక్య రాజేష్ నాయక్.**

**మన మహతి న్యూస్ సుజాత నగర్**
రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క నియోజకవర్గానికి ఏ ఒక్క మండలానికి గానీ ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం కానీ దానికి సంబంధించిన విధి విధానాలను నిర్దేశించడం కానీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం గానీ చేయలేదు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం రాకముందే సుజాతనగర్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో కొత్తగా ఎన్నుకోబడినటువంటి సర్పంచులు మరియు వారి భర్తలు కొంతమంది బినామీలు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తాం అని చెప్పి కొత్త నాటడానికి తెరతీస్తూన్నారు .లబ్ధిదారుల దగ్గర కాకుండా ఆశావాహుల దగ్గర నుంచి కొంత సొమ్మును డిమాండ్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తూ ఉన్నాయి. ఇదే అదునుగా కొంతమంది వారికి నచ్చిన వాళ్లకు కొంత డబ్బులు ఇచ్చి వారి



పేర్లను నమోదు చేసుకుంటూ ఇందిరమ్మ ఇళ్లు రాగానే ఈసారి ఫస్ట్ నీకే ఇస్తాను అని చెప్తూ ఆశపేడుతున్నారు. ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే లిస్టు వచ్చి మా ఇంటి దగ్గరే ఉన్నది , వచ్చి పేరు చూసుకోండి, పేరు ఉంటే నా3 లో ఉన్నదాన్ని నా1 లోకితెచ్చే బాధ్యత నాది అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. దానికి తోడు మీరు ఈసారి జరిగిన ఎలక్షన్ లో నాకు ఓటు వేయలేదు. నా ప్రత్యర్థి తోని తిరిగారు ,వేరే పార్టీ వాళ్లకు ఇవ్వడం కుదరదు అంటూ బహిరంగంగానే విమర్శలు చేయడం తెలుస్తుంది. ఇలాంటి మూర్ఖత్వపు మాటలు విని వారికి నగదు చెల్లించి మోసపోవద్దని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండో విడత ఇందిరమ్మకు సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి నోటిఫికేషన్ రాలేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఏమైనా సందేహాలు ఉంటే మండల అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు రాకముందే అధికార పక్షం ఈ విధంగా ప్రవర్తిస్తే వచ్చిన తర్వాత ఇంకా ఎలా ఉంటుందో అని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కురపాటి రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు జె బిక్కులాల్, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సర్పంచ్ వజ్జా రామకృష్ణ

**మన మహతి న్యూస్ పాల్వంచ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వజ్జా రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి




ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, పాదచారుల భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ పీడీ బాల సుబ్రహ్మణ్యం, ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పంచాయతీ వర్కర్ కల్తీ రామకృష్ణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# తంగెళ్ళ బీడు ప్రజా ప్రభుత్వ స్థలములో అక్రమ గుడి నిర్మాణాన్ని ఆపి - ఆ స్థలముపై ఎంక్వయిరీ పెట్టండి

**- వైయస్సార్సీపి - కాంగ్రెస్ - కమ్యూనిస్టు - బహుజన్ సమాజ్ పార్టీల!**
**- ప్రజా ప్రభుత్వ భూమిని గద్దల్లాగా తన్నుకు వెళ్లి!**
**- అందులో అక్రమ గుడి నిర్మాణాలు చేపట్టిన కొందరు కూటమి నాయకులు!**
**- నాయకులారా మీకు చేతనైతే ప్రజల స్థలాన్ని కాపాడండి ఎంక్వయిరీ పెట్టండి!**
**ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా వాసం!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.16**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తిరువూరు నగర పంచాయతీ తంగెళ్ళ బీడీలో జరుగుతున్నటువంటి గుడి అక్రమ కట్టడాలపై తిరువూరు పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ,కమ్యూనిస్టు పార్టీ,బహుజన సమాజ్ పార్టీ,నాయకులు కు చేతనైతే ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కూటమి ప్రభుత్వం లో ప్రజలకు చందవలసిన భూమిని గద్దలా తన్నుకు వెళ్లి అధికారులను కూడా



ఆకట్టుకొని అక్రమ కట్టడాలు నిర్వహిస్తూ ఉంటే ఒక సామాజిక వేతగా దమ్ము ధైర్యంతో నెల రోజుల నుండి ఒక నిజాయితీగల జర్నలిస్టుగా నా పత్రికల్లో ప్రచురణ చేస్తూ ఉంటే అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్తే ఒక్క నాయకుడు కూడా స్పందించక పోవడం ఈరోజు సామాజిక వేతలు,నాయకులు, సిగ్గుతో తలదించుకోవాలని సామాజిక వేత మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అయిన దేవినేని అవినాష్ ఈ విషయంపై స్పందించి తంగెళ్ళ బీడు కు వచ్చి ఈ అవినీతి అక్రమాలని ప్రభుత్వ పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి లోకలో ఉన్నటువంటి అధికారుల అవినీతి అక్రమాలను ఎండగట్టి కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి ఈ నాయకుల అవినీతి అక్రమాలను అరికట్టాలని ప్రకటన ద్వారా మెహర్ బాబా కోరారు.

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ -- యూనిట్ అధికారులకు రాజ్యాంగ ప్రతుల పంపిణీ

**మన మహతి న్యూస్, భద్రాచలం:**
అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ చేతుల మీదుగా ప్రతి యూనిట్ అధికారికి భారత రాజ్యాంగ ప్రతితో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని కార్యనిర్వాహక ఇంజనీరు మధుకర్ అందించారు.



ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా రాజ్యాంగ ప్రతిని స్వీకరించడం పట్ల యూనిట్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ జయంతి సందర్భంగా రాజ్యాంగ ప్రతులు, అంబేద్కర్ చిత్రపటాలు అందించాలనే ఆలోచనకు కార్యనిర్వాహక ఇంజనీరు మధుకర్‌ను ప్రాజెక్టు అధికారి రాహుల్ ప్రశంసించారు

# తిరువూరు జనసేన పార్టీ కార్యాలయం లోఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు






**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.16**
మంగళవారం తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం లో భారత రాజ్యాంగ నిర్మాత డా"బి ఆర్ అంబేద్కర్ 135.వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ మహిళా నాయకురాలు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఏపీ స్టేట్ కన్వీనర్ కోట రాధా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం కుల వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసిన ఘనుడు మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ఒక్కరేనని రాధా కొనియాడారు.
అనంతరం బస్టాండ్ అవుట్ గేట్ వద్ద భోజనాలు పంపిణీ చేసిన కోట రాధా కిషోర్ దంపతులు ఈ కార్యక్రమంలో 20.వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లంకొండ సుధీర్ పాల్గొన్నారు

# గ్రామీణ స్థాయిలోని యువతను ప్రోత్సాహించడమే ప్రధాన మంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం ఉద్దేశం.....

**- బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య**

**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.క్రిష్ణ మండల కేంద్రం క్షీరలింగేశ్వరా స్వామి దేవాలయం ప్రాంగణంలో క్రిష్ణ మాగనూర్ ఉమ్మడి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్లె నర్సప్ప, జయానంద్ రెడ్డి అధ్యక్షతన ప్రధాన మంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా




పాల్గొని మాట్లాడిన వారు ఫిట్ ఇండియా ఆరోగ్య వంతమైన భరతదేశ్యమే లక్ష్యంగా మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోది గారు ప్రతి పార్లమెంట్ స్థాయిలో మండల స్థాయి నుండి నియోజకవర్గం, నియోజకవర్గం నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఈ క్రీడాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమన్ని మన పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకుందని ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువత ఈ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఖబడ్డీ, ఖో ఖో, క్రికెట్, వాలీబాల్, పోటీలు నిర్వహించి గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతితో పాటు నియోజకవర్గం స్థాయికి పంపడం జరిగింది అన్నారు. కార్యక్రమం లో అతితులు గా ఎంపీడీఓ విజయలక్ష్మి,, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య స్కూల్ ఆర్ జె సి బ్రాంచ్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.




ప్రీ ప్రైమరీ విద్యార్థులు మొదటి తరగతిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆత్మీయ స్వాగతంతో ప్రారంభమై. విద్యార్థులు అందమైన సంస్కృతిక ప్రదర్శనలతో కొనసాగింది. చిన్నారులు నృత్యాలు. రైమ్స్ మరియు ప్రసంగాలతో అందరినీ అలరించారు. గ్రాడ్యుయేషన్ దుస్తులలో చిన్నారులు ఎంతో ఆకర్షణీయంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. తల్లితండ్రులు పిల్లల విజయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ రవి కుమార్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ కృష్ణ గౌతమి, పి పి టి ఇంచార్జ్ స్వాతి, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నారి శక్తి బిల్లు పై బీజేపీ సానుకులం...

- కాంగ్రెస్ వారసత్వ పార్టీ... బానిసల పార్టీ..
- పార్లమెంటులో .. మహిళా బిల్లును పాస్ చేస్తాం..
- మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఇంట్లో... తేనేటి విందు
- హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు....
- రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బిజెపి ప్రముఖులు..





**హనుమకొండ:** పార్లమెంటులో బిజెపి బిల్లును ప్రవేశపెట్టి.. నారి శక్తికి మద్దతు ప్రకటిస్తున్నామని, బిజెపి పార్టీ మహిళలపై గౌరవాన్ని చాటుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. బుధవారముబిజెపి రాష్ట్ర అధ్యక్షులు హనువ కొండలోని మహబూబా బాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ గృహం లో రాష్ట్ర అధ్యక్షులు కి తేనేటి విందును ఇచ్చారు. కిషన్ దానభంగా పలువురు బిజెపి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ప్రేమేందర్ రెడ్డి, రావు పద్మ రెడ్డి, కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు

## ఐటిడిఏ భద్రాచలం గిరిజన ఇంజనీరింగ్ శాఖలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



**మన మహతి న్యూస్ భద్రాచలం**

ఐటిడిఏ భద్రాచలం గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ నాయకత్వం వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన దేశానికి అందించిన రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం వంటి సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు అంబేద్కర్ ఆశయాలను అందరూ అనుసరించాలని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గం.స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం నాడు స్వామివారి జన్మదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయము ఆరు గంటలకు స్వామివారికి ధ్వజహారణ 9 గంటలకు అభిషేకము ధృజహారణ కార్యక్రమము నిర్వహించన అనంతరము గురు స్వామి అశోక్ గౌడు ఆధ్వర్యంలో విష్ణుపూజ వందలాది మంది భక్తుల సమక్షంలో ఎంతో నిష్ట నియమాలతో నిర్వహించారు ఈ సందర్భంగా వారి అభిషేక కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ వారి సతీమణి పి ధనలక్ష్మి దంపతుల చే నిర్వహించారు ప్రత్యేక బృందం వారు నిర్వహించన భజన భక్తి కీర్తనలు ఎంతో భక్తులను ఆలరించాయి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ చైర్మన్ మానస కౌన్సిలర్లు వెంకటేష్ ఆప్షన్స్ సభ్యుడు వనంపల్లి లక్ష్మన్న నాగరాజ్ అమరేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బి.చంద్రకాంత్ గౌడ్ గురు స్వాములు అనిల్ కుమార్, శ్రీధర్ గౌడ్, నీలా గౌడు, భీమేష్, లక్ష్మణ్ గౌడ్ రాయప్ప,అశోక్ కుమార్ గౌడ్ ,బాలప్ప, డి.నర్సింహా రెడ్డి, తాళంపల్లి రమేష్, జయనందు వెంకట్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

## సమన్వయంతో నేరాల కట్టడికి కృషి చేద్దాం'

**మన మహతి న్యూస్ ప్రతినిధి.**

మూడు రాష్ట్రాల సరిహద్దు పోలీసులు సమన్వయంతో పని చేసి నేరాల కట్టడికి, కేసుల ఛేదనకు కృషి చేద్దామని మక్తల్ సీఐ రామ్ లాల్ అన్నారు. బుధవారం రాష్ట్ర సరిహద్దు కర్ణాటకలోని శక్తి నగర్ గెస్ట్ హౌస్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక సరిహద్దు పోలీసులు నిర్వహించిన క్రైమ్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు.

సరిహద్దుల్లో జరిగే నేరాల గురించి సమాచారం పరస్పరం తీసుకొని కేసుల పరిష్కారానికి పని చేద్దామని అన్నారు



## విస్సన్నపేట మండలం నరసాపురంలో బడిబాట కార్యక్రమం



**మనమహతి ప్రతినిధి:బ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,ఏప్రిల్.15**

బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఎస్ నరసాపురం మెయిన్ పాఠశాల హ్యాబిటేషన్ లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఏడు గంటలకే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం అందించే సౌకర్యాల గురించి తెలియజేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా తల్లిదండ్రులను ఒప్పించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి 1 కే.శంకరరావు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల మేలుకోరి తల్లికి వందనం విద్యార్థిమిత్ర కిట్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం డిజిటల్ విద్యాబోధన మరియు దూర ప్రాంత విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,జయ రావు,కే.అనురాధ, పి.మారేశ్వరి,రత్నం చైర్మన్ నాగ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు .

## మానవత్వమే అసలైన భక్తి'





**రుద్రంపూర్, ఏప్రిల్ 15:** మానవత్వమే అసలైన భక్తి అని, మతాల పేరుతో విభేదాలు సృష్టించుకోవద్దని అబ్దుల్ రెహమాన్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్ షాప్‌లో బుధవారం ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్ హెచ్.ఓ.డి జే. క్రిస్టఫర్ నాయకత్వంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి.సత్తార్ పాషా అధ్యక్షతన ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన వక్త మాట్లాడుతూ.. పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉండి, ఫిత్రా, జకాత్ ద్వారా పేదవారికి దానధర్మాలు చేస్తారని చెప్పారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన ఈ మాసం ప్రత్యేకతలు అన్నారు.ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎం.నరసింహారావు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. “మనమంతా బాగుండాలి” అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కట్టుబడి పని చేయాలని కోరారు. అబ్దుల్ బాసిత్, రజాక్ తదితరులు రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. తల్లిదండ్రులకు గౌరవం, పొరుగువారితో సత్సంబంధాలు, మానవతా విలువలు పాటించడం ద్వారానే నిజమైన భక్తి సాధ్యమని పేర్కొన్నారు.ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య మాట్లాడుతూ.. వర్క్ షాప్‌లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఉద్యోగులు కలిసి దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలను ఐక్యతతో నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం కార్మికులు అందరికీ షీర్ ఖుర్మా (సేమియా పాయసం) పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టి జి.ఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ ఁ ఎం) సూర్యనారాయణ రాజు, డీజీఎం పర్సనల్ జి.వి. మోహన్ రావు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, నాయకులు, అప్రెంటీసులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com